వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 08 డిసెంబర్ 2022

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెనగలూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ తగిలి రైతు మీగడ యానాదయ్య(75) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కొత్తపల్లెకు చెందిన యానాదిరెడ్డి ఉదయం పొలానికి వెళుతుండగా తమ పొలానికి పక్కనున్న ముళ్లతంతిని తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ పొలానికి కావాల్సిన విద్యుత్ కేబుల్లైను పక్క తోట మీదుగా గతంలో లైనును వేసుకొని మోటారు ఆడించేవారు. అయితే ఆ కేబుల్ వైరు ముళ్లతంతికి నాటిన రాయి, ముళ్లతంతిని రాసుకొని కేబుల్ తెగిపోవడంతో విద్యుత్తు తీగలు ముళ్లతంతికి తగులుకొనగా అదేదారిన వెళుతున్న యానాదిరెడ్డి ప్రమాదవశాత్తు ముళ్లతంతి తగులుకొని అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

భూ హక్కుతో రైతులకు ప్రయోజనాలు

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

అర్హులకు భూ హక్కు పత్రాల పంపిణీ : కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

భూ హక్కుతో రైతులు శాశ్వత ప్రాతిపదికన ప్రయోజనాలు పొందవచ్చునని, భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా, అత్యంత పారదర్శక విధానంలో భూ హక్కు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి పెండ్లిమర్రి మండలం ఎస్ రామాపురం గ్రామంలో భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి,సీ కే దిన్నే జెడ్పిటిసి నరేన్ రామంజనేయ రెడ్డిలు పాల్గొని అర్హులైన వారికి భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని రెవెన్యూ గ్రామాలలో పారదర్శకంగా రీ సర్వే చేసి, భూ యజమానులకు భూ హక్కు పత్రాలు అందిస్తున్నామని అన్నారు. భూ హక్కు పత్రాలలో ఇంకా ఏమైనా సమస్యలున్నా, తప్పులు దొర్లినా సవరించుకునే అవకాశం ఉందన్నారు. ఇందు కోసం సంబంధిత ఎంఆర్ఓ, ఆర్డీఒను సంప్రదించవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు వెయ్యి కోట్ల తో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే భూ హక్కు పత్రాలు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ల కోసం ఎక్కడకి వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ స్థాయిలోని గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 735 గ్రామాలలో 366 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి చేశామన్నారు.పెండ్లిమర్రి మండలంలో డ్రోన్ ఫ్లయింగ్ రీ సర్వే పూర్తయిన 23 గ్రామాల్లో భూముల హద్దులను తెలిపే భూరక్ష హద్దు రాళ్ల ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తిచేస్తున్నట్టు తెలిపారు. భూ హక్కు పత్రాల్లో క్యూ ఆర్ కోడ్,యూనిక్ ఐడెంటిటి నెం, మ్యాప్‌తో సహా సమస్త వివరాలు ఉంటాయని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. భూ వివాదాలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి వివాదాలను తొలగించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సూక్ష్మస్థాయిలో ఆలోచించి ప్రతి రైతుకు తన భూమికి గ్యారెంటీ ఇచ్చే కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేని విదంగా చేపట్టడం జరుగుతోందన్నారు. నేడు ఎస్ రామాపురంలోని భూ హక్కు పత్రాల కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో తొలి సారిగా సమగ్ర భూముల రీ సర్వేను చేపట్టిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొని వచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. భూ హక్కు పత్రాల ద్వారా రైతులు, కుటుంబాల మధ్య ఎన్నో ఏళ్లుగా ఉన్న అనేక భూ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారన్నారు. దీంతో రాష్ట్రంలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఇప్పటిదాకా 100 ఏళ్ల క్రితం బ్రిటిష్ వారు చేసిన సర్వేనే మనం ఫాలో అవుతున్నామన్నారు. ఇవే గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న తగాదాలకు ప్రధాన కారణమని వీటన్నింటికీ శాశ్వత పరిష్కారమే భూ రక్ష పథకం అన్నారు. అంతకుముందు ఎస్ రామాపురం గ్రామం మొయిళ్ళ కాలువ గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన భూ సర్వే కి ఉపయోగించిన పరికరాలు, ఫోటో గ్యాలరీని కలెక్టర్ విజయ్ రామరాజు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వైఎస్సార్ జగనన్న భూ హక్కు పత్రాలు అందుకున్న ఎస్. రామాపురం రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ధర్మ చంద్రారెడ్డి, సర్వే ఏ.డి. ప్రసాద్ రావు,రామాపురం సర్పంచ్ బాబాబి, సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి ప్రభాకర్ రెడ్డి, సొసైటి ప్రెసిడెంట్ నాగేంద్ర, గ్రామ స్థానిక నాయకులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి.డిసెంబర్ 07 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మనబడి, నాడు నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెండవ దశ మనబడి నాడు నేడు పనులు పురోగతిపై ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎపిఎంలు, ఫీల్డ్ ఇంజనీర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మనబడి, నాడు నేడు పనులలో వేగం తగ్గిందని ఇక నుంచి వేగం పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాడు నేడు పనులు చేపట్టడం జరుగుతుందని అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. పనులు నిర్లక్ష్యం చేస్తే సంబందిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాడు నేడు పనులకు ఎక్కడైనా ఇసుక సమస్య ఉన్నట్లయితే వెంటనే ఆర్డీవోలు, తహశీల్దార్‌లకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో 11 అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు స్థల సమస్య వల్ల పనులు ప్రారంభించలేదని వెంటనే ఈ సమస్యను పరిష్కరించుకుని పనులు ప్రారంభించాలని ఐసిడిఎస్ పీడికి సూచించారు. నాణ్యతలో ఏ మాత్రం రాజీపడొద్దని హెచ్చరించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే అక్కడిక్కడే పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలన్నారు. అన్నమయ్య జిల్లాకు సంబందించి 1019 పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలు 21 జూనియర్ కళాశాలు రెండవ దశ నాడు నేడు పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల ఈ పనులన్నీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా ఒకటి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు బూట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించి విద్యార్థులు పాదాల కొలతలు జాగ్రత్తగా తీసుకుని ఈ నెల 12వ తేదీ లోపల జెవికె ఆప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాఘవ రెడ్డి, సమగ్రశిక్ష ఈఈ మురళీధర్, ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి శశికళ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు నిర్మాణాలు చురుగ్గా జరగాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు ఊపందుకునేలా కృషి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ బుదవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తేనే పురోగతి కనిపిస్తుందన్నారు. ఎంపిడివోలు తమ స్థాయిలో సమీక్ష నిర్వహించి ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి అయ్యేందుకు ఒక్కొ లబ్ధిదారునికి 35వేల రుణం ఇప్ించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ పీడిను కలెక్టర్‌ఆదేశించారు. జిల్లాలో 11039 మందికి ఇంటి నిర్మాణం కోసం రుణం ఇప్పించాల్సిందని, త్వరగా రుణం ఇప్పించాలని సూచించారు. జియో ట్యాగింగ్, రిజిస్ట్రేషన్ ప్రిపరేటరీ వర్కులన్నీ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. బిల్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. గత వారం నుంచి ఇంటి నిర్మాణంలో పురోగతి లేదని, అధికారులందరూ సీరియస్‌గాద తీసుకుని వచ్చే వారం నాటికి పురోగతి కనిపించాలన్నారు. హౌసింగ్ డీఈలు సచివాలయంలకు వెళ్లి ఇళ్ల నిర్మాణంలో ఎందుకు పురోగతి కావడంలేదో మానటరింగ్ చేయాలన్నారు. ఎంపిడివోలు, అంగన్‌వాడీ, సంక్షేమ వసతి గృహాలను తరచూ తనఖీలు చేయాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరయిన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎస్ డబ్ల్యుఎస్ ఏవో మనోహర్‌రాజు, గృహ నిర్మాణ శాఖ పిడి శివయ్య, డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, సీపివో కృష్ణనాయక్, జిల్లా అధికారులు, ఎంపిడివోలు, హౌసింగ్, మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

వంద బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు
IIలో

ఎర్ర చందనం అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

-జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి.డిసెంబర్ 07 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా పట్ల పోలీస్‌లు కఠినంగా వ్యవహరించాలని స్మగ్లర్‌లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్‌లను ఆదేశించారు. బుదవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజంపేట సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఎర్రచందనం కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 48 గ్రామాలకు ఎర్ర చందనం అక్రమ రవాణా గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్పీ చెప్పారు. ఈ గ్రామాలలో పోలీస్‌లు సంచరిస్తూ ఆ గ్రామాలలోని 12 మంది ఎర్ర చందన స్మగ్లర్‌లను మరియు 208 మంది కూలీలను గుర్తించి వారి జీవన విధానాలను మరియు ప్రస్తుతం వారు చేయు పనులను గురించి ఆరా తీశారు. ఎర్ర చందనం అక్రమరవాణా చేయకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని వారికి కౌన్సిలింగ్

నిర్వహించారు. ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టుటకు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాజంపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బి.సి.లకు అన్యాయం చేసింది వైసిపినే

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పాలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసుల రెడ్డి,

కడప, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

రాష్ట్ర జనాభాలో 50 శాతంపైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతులకు గత 4 సంవత్సరాలుగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ మాజి మంత్రి కొల్లు రవీంద్ర, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్సీ బి.కెట్. రవి, మాజీ జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బి.సి.లలో చేతివృత్తులు, కులవృత్తులు చేసుకుంటూ జీవనం చేసుకొనే బి.సి.ల అభివృద్ధి అగమ్యగోచరం అయిందన్నారు. బి.సి.లు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ వరకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు కారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. బి.సి.లు 24 మంది రాజకీయ హత్యలకు గురైతే, వాటిపై విచారణ చేపట్టకపోవడం విచారకరమన్నారు. అలాగే వందలపైన అక్రమ కేసులు భనాయించి మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో బి.సి.లకు పెద్దపీట వేసి రుణాలు అందించేవారని తెలిపారు. పారిశ్రామికంగా ఏర్పాటు చేసుకొనేందుకు ప్రభుత్వం ప్రోత్సహించేందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత బి.సి.లకు చెందాల్సిన పథకాల నిధులను దారి మళ్ళించారని తెలిపారు. బి.సి.లపై చిత్తశుద్ధి ఉంటే వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంటో తెలియజేస్తే బాగుందన్నారు. ఇప్పటికైనా వైస్సార్ సిపి కల్లబొల్లి మాటలు మాని బి.సి.ల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం టిడిపి నాయకులు డిఆర్వోకు వినతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, బి.సి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కల్యాణ వేదిక వద్ద జాంబవంతుని విగ్రహం ఏర్పాటు:జేఈవో వీరబ్రహ్మం

పనులను పరిశీలిస్తున్న టిటిడి జేఈవో వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, డిసెంబర్7, ప్రభాతవార్త:

ఒంటిమిట్ట కోదండరామాలయం కల్యాణ వేదిక పరసర ప్రాంతాల్లో జాంబవంతుని విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని టిటిడి జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. బుధవారం ఆయన ఆదికారులతో కలిసి ఒంటిమిట్ట లో జరుగుతున్నపలు ఆభివృద్ధి పనులను పరిశీలించారు.జనవరి1న తేదీన వైకుంఠ ఎకాదశి రోజు భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు పై ఆధికారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ రోజుల్లో దర్శనం సమయం కూడా పెంచాలని ఆదికారులను ఆదేశించారు. ఒంటిమిట్టలోని కల్యాణ వేదిక వద్ద ఆవసరమైన నిర్మాణాలుచేపట్టి భక్తులు పెళ్ళిళ్ళు చేసుకోవడానికి ఆందుబాటులోకి తెచ్చే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఛీఫ్ ఇంజనీర్ నాగేశ్వరావు, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, ఆధికారులు పాల్గొన్నారు.

టీడిపి వెంటే ముస్లీం మైనార్టీలు

-టీడిపి హయాంలో మైనార్టీలకు స్వర్ణయుగం

-మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.డిసెంబర్ 07 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికలలో ముస్లీం మైనార్టీలు తెలుగుదేశం పార్టికి సంపూర్ణ మద్దతు ఇస్తారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 7,8వ వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీలును ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ముస్లీం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2015-16కు గాను 540 కోట్లు, 2016-17 కు గాను 710 కోట్లు 2017-18 కి గాను 840 కోట్లు, 2018-19కి గాను 1140 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులయిన మైనార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు. దుల్హన్ పథకం ద్వారా ముస్లీం యువతల వివాహాలకు ఒక్కొక్కరికి 50వేలు చెల్లించామన్నారు. విదేశి విద్యోన్నతి పథకం ముస్లీం విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇమాములకు గౌరవవేతనం రంజాన్ నెలలో ముస్లీంలకు రంజాన్ తోఫా

తో పాటు మైనార్టీ కార్పోరేషన్ ద్వారా అర్హులయిన పేదలకు స్వయం ఉపాధి పొందుటకు తక్కువ వడ్డీ శాతంతో రుణాలు అందజేశామన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంక్ చూసుకున్నారు తప్ప వారి సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. రాయచోటి పట్టణంలో దాదాపు రెండు నెలలు తాను ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో నిర్వహించి ప్రజలలో మమేకమవుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని వైసిపి ప్రభుత్వం పట్ల తీవ్ర విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, బోనమల ఖాదర్‌వలి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, హుస్సేన్, మైనార్టీ మహిళా నాయకురాలు నసీబ్‌జాన్, రెడ్డిప్యారీ, భారీగా తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పసికూనలను కాల్చి చంపిన కసాయితల్లి

- కులాంతర వివాహమే ఇందుకు కారణం

- కన్నవారు, కట్టుకొన్న వాడు దూరమయ్యాడన్న ఆవేదన

రామసముద్రం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

ఇద్దరి పిల్లలను కాల్చి చంపేసిన తల్లి

రామసముద్రం మండలంలోని కురప్పల్లె గ్రామానికి చెందిన జ్యోతి తన పిల్లలను తానే కాల్చి, తాను కాల్చుకోవాలన్న ఉద్దేశ్యంతో కిరోసిన్ పోసుకొని నిప్పుంటించుకోబోయిన సంఘటన బుధవారం కర్నాటక బార్డర్‌లో జరిగింది. కర్నాటక పోలీసుల కథనం మేరకు పుంగనూరు మండలంలోని బట్టందొడ్డి గ్రామానికి చెందిన లలి తమ్మ, శంకరప్పల కుమార్తె జ్యోతి అయితే జ్యోతి విద్యాభ్యాసం తన అవ్వతాతల వద్ద జరిగింది. ఈ నేపథ్యంలో కర్నాటక బార్డర్‌కు చెందిన ఓ వ్యక్తితో కులాంతర వివాహం చేసుకొంది. వీరికి ఇద్దరు ఆడఎల్లలు కలిగారు. కొంతకాలం వీరి సంసారం సజావుగా సాగింది. అయితే ఇటీవల జ్యోతిని భర్త వదిలివేశాడు. పుట్టింటివారు కులాంతర వివాహం సాకుతో ఇంటికి రానివ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తాను కన్న పిల్లలను తాను తనువు చాలించాలన్న ఉద్దేశ్యంతో కోలార్ జిల్లా ముళబాగల్ పట్టణంకు చెందిన హనుమాన్ బెట్ట బండమీద ఇద్దరి పిల్లలను కొరోసిన్ పోసి నిప్పుపెట్టింది. తరువాత తానుకూడా నిప్పు పెట్టుకునే లోపు స్థానికులు పల్లిపాల్యం వాసులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి కర్నాటక పోలీసులు వచ్చేలోపు ఇద్దరు పిల్లల్లో ఒకరు మృతి చెందారు. మరోకరు కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కర్నాటక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివి

సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళివ్వాలని పిలుపు

జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్

కడప, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

మొక్కవోని దీక్షతో దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివని వారి సేవలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అని జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ ప్రశంసించారు. బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో డిఆర్వో గంగాధర గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జిల్లాలోని సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో మంది సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించి అమరులయ్యారన్నారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి, సాహసం, వారి త్యాగ నిరతి పట్ల.. దేశం యావత్తు గర్విస్తోందన్నారు. కార్గిల్ పోరాట సమయంలోనూ, జమ్మూ కాశ్మీర్ పరోక్ష యుద్ధంలోను, ప్రకృతీ వైపరీత్య సమయాల్లోనూ దేశ సరిహద్దుల్లో మన సైనికుల ధైర్యసాహసాలు, తెగువకు జాతి యావత్తూ.. గర్విస్తోందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారికి, వారి కుటుంబాలకు మనమందరం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. దేశం మొత్తం గర్వించే సైనికుల వీర సాహసం, త్యాగ నిరతి పట్ల ప్రతి ఒక్క పౌరుడూ స్పందించాలన్నారు. సాయుధ దళాల సంక్షేమం కోసం.. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎన్ సిసి విద్యార్థులు సేకరిస్తున్న పతాక నిధికి.. తన వంతుగా మొదటి విరాళం ఇచ్చి.. ప్రతి

ఒక్కరూ తోచిన విరాళమిచ్చి.. దేశభక్తిని చాటుకోవాలని డిఆర్వో పిలుపునిచ్చారు. విరాళాలు అందించాలనుకునే వారు.. సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్, మొగల్రాజపురం, విజయవాడ. వారి చిరునామాకు డిడి రూపంలో గాని పంపవచ్చన్నారు. లేదా ఇసిఎస్ ద్వారా గాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎంజీ రోడ్డు, విజయవాడ అకౌంట్ నెంబరు. 33881128795, ఐఎస్ఎఫ్‌సి, ఎస్‌బిఐఎన్ 0016857 కూడా పంపుతూ జిల్లా సైనిక సంక్షేమ అధికారి, వైఎస్ఆర్ జిల్లా కడప వారికి సమాచారం తెలియ చేయవలసిందిగా కోరారు. మీరు అందజేసే విరాళాలకు సెక్షన్ 80 (జి)(5)(IV) ఆదాయపు పన్ను చట్టం 1961 ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఉంటుందన్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి రఘురామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. అధికారి నీలయ్య, మాజీ సైనికులు, పలు కళాశాలలకు చెందిన ఎన్ సిసి క్యాడెట్స్, బెటాలియన్ ఎన్ సిసి సర్వీస్ పర్సనల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-42 భూసేకరణకు వేగవంతం చేయండి

తహశీల్దార్‌ల సమీక్ష సమావేశంలో ఆర్డీఓ మురళి

మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

మదనపల్లె-మొలకలచెరువు ఎన్‌హెచ్-42 నాలుగులైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా భూసేకరణ వేగవంతం చేయాలంటూ ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. బుధవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో మొలకలచెరువు, కురబలకోట, బి.కొత్తకోట, మదనపల్లె తహశీల్దార్లతో రోడ్డు భూసేకరణకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నాలుగులైన్ల రోడ్డు విస్తరణకు ప్రభుత్వం టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఇందుకుగానూ త్వరితగత

లోన్ యాప్‌ల మాయలో పడొద్దు

కడప క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:

లోన్ యాప్‌ల మాయలో పడి మానసిక వేదనకు గురి కావద్దని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాల్లో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులువుగా అప్పు లభిస్తుందని ఫేక్ లోన్ యాప్‌ల వలలో పడొద్దని చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి మీ నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బు కట్టించే విధంగా మోసగాళ్లు బెదిరించడం మానసిక క్షోభకుగురి చేస్తారన్నారు.

ప్రతి గ్రామానికి మంచినీరు అందిస్తాం

పెనగలూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త

తాగునీటి సమస్యను ఇప్పటికే అధికమించామని మండలంలో దాదాపు 98 శాతం తాగునీటిని ప్రజలకు అందించగలుగుతున్నాం. తాగునీటికి సంబంధించి ఎటువంటి సమస్య లేదని వైస్ ఎంపిపి కొండూరు విజయ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపిపి సౌందర్య ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి మాట్లాడుతూ మండలంలో దాదాపుగా 13 కోట్ల రూపాయలు తాగునీటికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించనున్నట్లు ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రైతులకు రావాల్సిన సబ్సిడీలు, రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎక్కువ శాతం పండ్లతోటలపై ఆధారపడే రైతులకు ప్రభుత్వం నుండి సబ్సిడీలను గూర్చి అన్ని సమావేశాల్లో తమవంతు కృషి చేసి హార్టికల్చర్ రైతులకు తగు సూచనలు, సలహాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సుబ్బరాయుడు, తహశిల్దారు శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, పొందలూరు మాజీ కాలువ ప్రెసిడెంట్ వీర నారాయణరెడ్డి, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డాక్టర్ నిమ్మచి, పిఆర్ ఎఇ గంగులయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకటరమణ, విద్యుత్తు ఎఇ షఫీ, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

9న హెచ్‌డీఎఫ్‌సీలో రక్తదాన శిబిరం

కడప కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను 9వ తేదీ శుక్రవారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా కడప నగరంలోని సంధ్య సర్కిల్ దగ్గర హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 11150 నగరంల్లో 5500 రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేరి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం ఉంటుంది. అందుకే రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఫైబర్ గ్యాస్ సిలిండర్ ఉపయోగించండి

ప్రమాదాలు నివారించండి : ఇండేన్ గ్యాస్ ప్రతినిధి రాఘవ

కడప ఏడురోడ్లు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

గ్యాస్ సిలిండర్ లీకేజీ వల్లనో, మనం అప్రమత్తంగా లేనప్పుడు, ఇదో చిన్న పొరపాటు వల్లనో జరిగే ప్రమాదాల వల్ల ప్రాణంతో పాటు ఎంతో నష్టపోవాల్సి వస్తుంది. అటు ప్రమాదాలు జరగకూడదని ఇండేన్ గ్యాస్ కంపెనీ వారు 10 కేజీల ఫైబర్ గ్యాస్ సిలిండర్‌ను ప్రవేశపెట్టిందని ఇండేన్ గ్యాస్ కంపెనీ ప్రతినిధి రాఘవ అన్నారు. ఫైబర్ గ్యాస్ సిలిండర్ వల్ల ఎటువంటి ప్రమాదం ఉండదని తెలిపారు. తరచూ మహిళలు ప్రమాదాలకు గురవుతున్నారని, మహిళలు ప్రమాదాలకు గురవుతున్నారని, మహిళలు సంరక్షణార్థం ఫైబర్ సిలిండర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఖాజా ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయిపేటలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ జహీర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ బాయ్ సిలిండర్ డెలివరీ చేసినప్పుడు అతని వద్ద తూకం కాటా ఉంటుంది. సిలిండర్ 14.2 కేజీలు ఉందో లేదో గమనించాలన్నారు. కేవలం ఇంటి వంట అవసరార్థమే దీన్ని ఉపయోగించాలన్నారు. గ్యాస్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో గ్యాస్ డెలివరీ బాయ్ ఉస్మాన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త :

వేంపల్లెలోని స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన రెండవ దక్షిణ భారత కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో ప్రతిభ కనపరిచారు. 12ఏళ్ల విభాగంలో సి.వి.సుబ్బరాయుడు, బి.తరుణ్, 13ఏళ్ల విభాగంలో ఎం.అంజన్‌కుమార్‌రెడ్డి, కె.తరుణ్ కుమార్‌రెడ్డి, వి.జోగేశ్వర్‌రెడ్డి, డి.షణ్ముఖ సాయి, 14ఏళ్ల విభాగంలో బి.కార్తీక్ రెడ్డి పథకాలు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, మాస్టర్ విజయ్‌ను కరస్పాండెంట్ అభినందించారు.

శ్రీచైతన్య హైస్కూల్‌లో కలర్స్‌డే వేడుకలు

వేంపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో బుధవారం కలర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఎల్లో, గ్రీన్ కలర్స్ ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మ కతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, పాటలు, క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఎల్లో కలర్‌లో ఉన్న ఆహార పదార్థాలైన పండ్లు, కూరగాయలు తినడం వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎల్లో కలర్ డ్రెస్సులు ధరించి వివిధ ఆటలు, పాటలతో ఆలపించారు. చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి

పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 7, ప్రభాతవార్త

ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలు దీవించాలని తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. పిటిఎం మండలం లోని టీ. సదుం గ్రామపంచా యతీలో ఎర్రబల్లి,అనంతపురం. గుండుపల్లి. రామాపురం గ్రామాలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటిం చారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతినిత్యం ఎస్సీ ఎస్టీ మైనార్టీ బలహీన వర్గాలకు చేయూతనిస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్తి స్థాయిలో అందడం. జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతుం దన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉంగరాల శివన్న. టి సదుం వైసిపి ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. రామాపురం మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి. సర్పంచులు సుబ్బరెడ్డి. శంకర్. రహమతుల్లా. అనసూయ మంజునాథ రెడ్డి. లోకేష్. రెడ్డివైసిప నాయకులు కొండ సిద్ధార్థ. విజయ్‌కుమార్ రెడ్డి. రాఘవరెడ్డి. కుంచె శ్రీనివాసులు. ఎంపిటీసీ మంజు జయలలిత. వార్డ్ నెంబర్ వెంకట్‌రెడ్డి. సింగల్ విండో సుబ్ర హ్మణ్యం రెడ్డి.ఎంపిటిసిలు చంద్ర. సయ్యద్ భాష. ఎస్సీ ఎస్టీ జిల్లా మోనిటర్ అధ్యక్షుడు కెవి రమణ. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఇంచార్జ్ తహసి ల్దార్ విద్యాసాగర్. ఏపీఎం సాంబశివ. ఎంఈఓనారాయణ. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు. ఏవో ప్రేమలత. పాల్గొన్నారు.

నిరుద్యోగుల ఆశాదీపం ఉక్కు పరిశ్రమ : సిపిఐ

కమలాపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త:

9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే సీపీఐ పాదయాత్రను జయప్రదం చేయాలంటూ కమలాపురం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ యాత్ర కన్నెతీర్థం నుంచి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, చెన్నూరు మీదుగా కడప కలెక్టర్ కార్యాలయానికి చేరుతుందని ఐదు రోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా లాయర్లను మద్దతు కోరిన సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శులు కొమ్మది ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజీవ్‌లు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ వచ్చేంత వరకు తాము ఉద్యమం కొనసాగిస్తా మన్నారు.

టేకూరు గ్రామ పంచాయతీలో గడప గడప కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 7ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో టేకూరుపేట గ్రామ పంచాయతీలో బుధవారం కొట్టాలపల్లి, సూరి సిద్దిపల్లె, టేకూరు హరిజనవాడలో గడప గడప కార్యక్రమంలో భాగంగా నవరత్నాలలోని సంక్షేమ పథకాలను ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ సుధ వివరించారు. ఈ కార్యక్రమంల రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ప్రసాద్, వైఎస్సార్ సిపి ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, తహశీల్దార్ విజయకుమారి, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వంద బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం...కేసు నమోదు

దువ్వూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

గుడిపాడు గ్రామంలో బుధవారం రాత్రి విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వ హించి వంద బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ రామకృష్ణ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గుడిపాడు గ్రామంలోని ఓ వీధిలోని పాడుపడిన ఇంట్లో వంద బస్తాల రేషన్ బియ్యం నిల్వ ఉంచారని, సుమారు 5వేల కేజీలు ఉన్నట్లు గుర్తించి ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేయాల్సిన బియ్యం నిల్వ ఉంచడం నేరమని ప్రభుత్వం సరఫరా చేసే గొనె సంచుల్లోనే బియ్యం ఉండడం గమనార్హం. ఈ రెండు కారణాలతో షరీఫ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. బియ్యాన్ని ఆర్ఐ బాలనారాయణ స్వామికి అప్పగించగా వాటిని మైదుకూరు సివిల్ సప్లై గోడౌన్‌కు తరలించారు. కేసు నమోదు చేయాలని దువ్వూరు పోలీసులకు బదిలీ చేశారు.

పీహెచ్‌సీకి 50 కుర్చీలు వితరణ

దువ్వూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గుడిపాడు ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి 50 కుర్చీలు విరాళంగా అందజేశారు. ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు లేకపోవడంతో సమావేశానికి వచ్చిన సిబ్బంది ఇబ్బందులు పడేవారు. దీంతో శ్రీనివాసులురెడ్డి 50 కుర్చీలు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.20వేలు ఉంటుంది. ఎంపీటీసీని వైద్య సిబ్బంది ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి మహబూబ్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి వీరాళాలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక అభివృద్ధికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ అధ్యక్షులు ముక్కా రూపానందరెడ్డి విరాళాలు అందజేస్తూ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాలో రామ సముద్రం గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ఫౌండేషన్ ద్వారా రూ.3లక్షలు అందజేశారు. ముదినేపల్లి దళితవాడకు సంబంధించి రామాలయానికి రూ.లక్ష చెక్కును గ్రామస్థులకు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోష దాయమని భక్తులు, గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తనయులు ముక్కా సాయివికాష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా పేదలకు, దేవాలయాలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి మానవ సేవే మాధవ సేవగా భావించి ఆధ్యాత్మిక దేవస్థానాలను అభివృద్ధి పథంలో నడిపిం చడం ఎంతో దైవకార్యమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదర్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

ఏపీఎండీసీ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని బుధవారం ఏపీఎండీసీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి సీపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ పోకూరి మురళీ, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించి యాజమాన్యం ట్రైనింగ్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని వారు వినతిపత్రంలో తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ట్రైనింగ్ ఉద్యోగాలు ఇవ్వడం అన్యాయమన్నారు. పలుమార్లు సంస్థ దృష్టికి నిరసనల ద్వారా వినతిపత్రాలు అందించినా యాజ మాన్యం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, దినేష్, హరిబాబు, విజయ్‌కృష్ణ, కృష్ణ చైతన్య, వెంకటేష్, సలీం, రమణారెడ్డి, మనోజ్ పాల్గొన్నారు.

అగ్రహారం గ్రామస్థులకు న్యాయం చేస్తాం

ఓబులవారిపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

మంగంపేట ఆర్ఆర్-2 గ్రామాన్ని జేసీ తమీం అన్సారియా రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డిలు పరిశీలించారు. ఇటీవల గోడ కూలి మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించి వారి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నో ఇబ్బందుల మధ్య అగ్రహారం ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నామని గ్రామస్థులు తమ ఆవేదన వెలిబుచ్చారు. 2012లో ఏపీఎండీసీ మైనింగ్ అవసరాల కోసం అగ్రహారాన్ని డేంజర్ జోన్‌గా ప్రకటించిందని అప్పటి నుంచి కొంత పరిహారం ఇచ్చినా మా గ్రామాన్ని పునరావాస గ్రామాలకు తరలించడంలో సంస్థ విఫలమైందన్నారు. గని కింది భాగంలో అగ్రహారం గ్రామం ఉండడంతో అధిక బ్లాస్టింగ్‌తో గోడలు, ఇల్లు బీటలు వారి గతంలో కూడా పలు ప్రమాదాలు సంబవించాయని అవే కాకుండా విష సర్పాలు, అడవి పందులు గ్రామాల్లో పర్యటిస్తుంటాయన్నారు. ప్రమాదాల నుంచి కాపాడాలని అధికారులను వేడుకుంటున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల డిమాండ్లు పరిష్కరించాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల డిమాండ్లు, కోర్కెలు పరిష్కరించాలని బుధవారం గ్రామ వీఆర్‌ఏలు రాజంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల అధ్యక్షుడు ప్రసాద్, తిరుపాల్ తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేశారు. అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలకు సంబం ధించి డిమాండ్లు, కోర్కెలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్‌లోని వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

మంగంపేట పునరావాస లేఅవుట్లు పరిశీలన

ఓబులవారిపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

మంగంపేట పునరావాసాలకు సంబంధించి బుధవారం రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి లేఅవుట్లు సిద్ధం చేసే అధికారులతో సమావేశమై పలు ఇంటి స్థలాలకు సంబంధించి లేఅవుట్లు పరిశీలించారు. అన్నమయ్య జిల్లా నుంచి కొంత మంది అధికారుల ద్వారా లేఅవుట్లు సిద్ధం చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ ద్వారా మంగంపేట గ్రామస్థులకు అందాల్సిన అన్ని పరిహారాలు పంపిణీ చేసి వారికి కేటాయించిన ఇంటి స్థలాల లేఅవుట్ల పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇకపై జాప్యం లేకుండా పనులు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లేఅవుట్లను సిద్ధం చేస్తున్నామని ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే గ్రామస్థులు తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీర్‌మున్నీ, సర్వేయర్లు బెనర్జీ, రెవెన్యూ ఏపీఎండీసీ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి : ఎస్‌టియు

రాయచోటి డిసెంబర్ 07 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయులుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టియు రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా శాఖ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం వస్తే వారం రోజులలో సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మాట మార్చారని మూడు సంవత్సరాలు గడిచినా పలు మార్లు అభ్యర్థించినా రద్దు చేయకపోగా సాచివేత ధోరణి ప్రదర్శించడం దారుణమన్నారు. 3,4,5 తరగతుల ప్రాథమిక పాఠశాలలో ఉండడం వలనే బోదనకు సౌకర్యవంతంగా ఉంటుందని వారిని తిరిగి ప్రాథమిక పాఠశాలకే పంపి వారి మానసిక స్థాయికి అనుగుణమైన వాతావరణంలో విద్యనభ్యసింపజేసి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు విశాలమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా మెర్జింగ్ విరమించుకోవాలని రాష్ట్ర నాయకులు వై.రవీంద్రారెడ్డి, వెంకరమణ, రమణారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌టియు రాష్ట్ర, జిల్లా నాయకులు డా.జనార్దన్‌రెడ్డి, మున్వీర్‌బాష, అంజాద్‌బాష, అరీఫుల్లా, అబుజర్ రెహమాన్, నాగరాజు, వెంకరమణ, వేణుగోపాల్, గణపతి నాయక్, శంకర్‌రెడ్డి, జబీవుల్లా, బాబురెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నాగేశ్వర్, ఓబులేసు, బివి రమణ, రామాంజులు, అమర్‌నాథరెడ్డి, శేఖర్‌రెడ్డి, సర్తాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

తలసిమియా వ్యాధి గ్రస్తునికి రక్తదానం

రాయచోటి టౌన్.డిసెంబర్ 07 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలకడకు చెందిన వేణుగోపాల్ రెడ్డి తలసీమియా వ్యాధి తో బాధపడుతూ ఒ-పాజిటివ్ రక్తం అవసరం పడగా బ్లడ్ మోటివేటర్ నేషనల్ బ్లడ్ ప్రమోటర్ హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ డా.సయ్యద్ మైనుద్దీన్ వెంటనే స్పందించి ఐటిఐ చదువుతున్న విద్యార్థి స్వచ్ఛందంగా వచ్చి దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేశారు. అలాగే పట్టణంలోని కొత్తపల్లికి చెందిన అఫ్రీన్ అనే గర్భవతికి బి-పాజిటివ్ రక్తం అవసరం కాగా ఇలియాజ్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అమరావతి హాస్పిటల్‌లో రక్తదానం చేశారు. జైబా నాలుగేళ్ల పాపకు ప్లేట్లెట్స్ అవసరం కాగా ఆరోగ్య శ్రీలో పనిచేస్తున్న ప్రవీణ్ అందజేశారు. కార్యక్రమంలో దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డితో సాయినాథ్‌శర్మ భేటీ

కమలాపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త:

కమలాపురం మాజీ శాసనసభ్యుడు గండ్లూరు వీరశివారెడ్డితో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. వీరశివారెడ్డికి స్వల్ప అనారోగ్య కారణంగా హైదరాబాదులో చికిత్స తీసుకొని ప్రొద్దుటూరులోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా కాశీభట్ల సాయినాథ శర్మ ఆయనను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ సమీకరణాల విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. దేవుడి దయతో త్వరగా కోలుకొని కమలాపురం రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని సాయినాథ్‌శర్మ ఆయనను కోరారు. సాయినాథ్‌వర్మ వెంట పెద్దచెప్పలి ఎంపీటీసీ నాగరాజాచారి, మాజీ సర్పంచ్ జరితా సుదాకర్, మైనార్టీ నాయకుడు చింతకుంట మహ్మద్ రఫీ, గుండం వెంకటేశ్వరరెడ్డి, ఎన్.మహేష్ యాదవ్ వీరశివారెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

అలరించిన ముషాయిరా

కడప ఏడురోడ్లు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

కడప పట్టణం రవీంద్రనగర్‌లో వెలసిన శ్రీఅలీ మురాద్ సాహెబ్ దర్గా 134వ ఉరుసు సందర్భంగా దర్గా పీఠాధిపతి ముతవల్లి హఫీజ్ తహిరుల్లా ఖాద్రి ఆధ్వర్యంలో ముషాయిరా ఉర్దూ కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ముషాయిరా కార్యక్రమానికి రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉర్దూ కవులు పాల్గొని దర్గాలోని స్వామి వారిపైన ఉర్దూలో కవితలు వినిపించి తమ కవిత పాండిత్యాన్ని స్వామి వారిపై గల తమ భక్తిని చాటారు. ఈ ముషాయిరా కార్యక్రమానికి పాల్గొన్న స్వామి వారి భక్తులు పీఠాధిపతి భక్తులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆసక్తిగా కవితలను ఆలకించారు. ఈ కార్య క్రమంలో సయ్యద్ హుసేని షామీరీ, మగ్దుం బుఖారీ, అబ్దుల్ బుఖారీ, అన్వర్ హాదీ తదితరులు పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

కడప కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

యువతను, విద్యార్థులను జగన్ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆయన కడప నగరంలోని మైదానాలలోని వాకర్స్‌ను, క్రీడాకారులతో మాట్లాడారు. తెలుగు గంగ, ఈపీఎఫ్ ఆఫీస్, ఎల్ఐసీ, యూనియన్ బ్యాంక్, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల అదికారులు, సిబ్బందితో ముచ్చటించారు. కార్యక్రమంలో వైకాపా నేతలు పి.ప్రతాప్‌రెడ్డి, ఏపీ ఎన్జీవో నాయకులు వరదారెడ్డి, సుబ్బారెడ్డి, పురుషోత్తం, చంద్రశేఖర్, నిమ్మకాయల వెంకట రామిరెడ్డి, మల్లేష్, ప్రసాద్, రామకృష్ణ, చంద్ర పాల్గొన్నారు.

ఉక్కు సాధన మా లక్ష్యం

- పాదయాత్ర విజయవంతం కోసం అఖిలపక్ష, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని సాధించుకోవడమే మనందరి లక్ష్యమని అఖిల పక్ష నేతలు తీర్మానించారు. బుధవారం పోరుమామిళ్ళ పట్టణంలోని విజన్ కోచింగ్ సెంటర్‌లో ఈనెల 9న సిపిఐ రాష్ట్ర కార్యదర్శిరామకృష్ణ ఉక్కు నిర్మాణ సాదన కోసం తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయా

మానసికస్థితి సరిగాలేక తప్పిపోయిన మహిళ

నందలూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా సైదాపురంకు చెందిన తుంటి తమణమ్మ(49) నందలూరులోని తన తమ్ముడు కనకదుర్గ ప్రసాద్ ఇంటికి వారం ముందు వచ్చిందని, మంగళవారం తన చెల్లెలు ఉన్న ఆడపూరుకు వెళ్లివస్తానని చెప్పి ఇంటినుండి వెళ్లిన ఆమె చెల్లెలు ఇంటికి వెళ్లక తిరిగి రాలేదని ఆమె మానసికస్థితి సరిగా లేదని ఆమె ఆచూకి గురించి నందలూరు పోలీసు స్టేషన్‌లో వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు తొలగింపుపై కేసు నమోదు

నందలూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త

నందలూరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతిలోని సర్వేనంబరు 885లోని ప్రభుత్వ భూమికి సంబంధించి ఆక్రమణకు గురికాగా ఆ విషయం నందలూరు తహశిల్దారు హెచ్చరికబోర్డు నాటారు. అయితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆ హెచ్చరిక బోర్డును తొలగించినట్లు తహశిల్దారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

రాములవారి గుడిలో పంతగాని పూజలు

రైల్వేకోడూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని మాధవరం పోడు హరిజనవాడ నందు బుధవారం రాములవారి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు దేవాలయంలో ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని వేదపండితుల ఆశీర్వచనాలను పొందారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్‌నాయుడు, ఎం.అమర్, హరితో పాటు గ్రామస్థులు పాల్గొని వేదపండితుల ఆశీర్వచనాలను పంతగాని నరసింహప్రసాద్ పొందారు.

వాగేటికోన ఆక్రమిత భూముల్లో ప్రభుత్వ బోర్డు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వాగేటికోన భూములను కొంతమంది స్వతంత్రంగా కబ్జా చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్ తమ సిబ్బందితో నోటీసు బోర్డును నాటారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతం నందు కొంతమంది బడా బాబులు రహస్యంగా భూములను స్వతంత్రంగా స్వాధీనపరుచుకొని కంచె వేసుకొన్న సందర్భంలో సమాచారం తెలుసుకొన్న రైల్వేకోడూరు తహశిల్దారు ఎట్టకేలకు బుధవారం ఆ ప్రాంతాలను పర్యవేక్షించి ఎట్టకేలకు భూముల్లో ప్రభుత్వ నోటీసు బోర్డును నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు. దీని సమగ్ర నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు కూడ అందజేస్తామని ఆయన అన్నారు.

ఇదేమి ఖర్మ కార్యక్రమానికి అనూహ్యస్పందన

రామసముద్రం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని నడింపల్లె పంచాయతీలో పలు గ్రామాల్లో ఆర్‌జె.వెంకటేష్, దొమ్మలపాటి యశ్వస్వి రాజ్‌ల ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పరి పాలనలో నిత్యవసర సరుకుల ధరలు, అమాంతంగా పెరిగిపోయాయని, పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు రోజురోజు పెంచుకొంటూ పోతున్నారంటే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అని నినాదాలుచేశారు. ఈ కార్య క్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయగౌడు, టిడిపి మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆర్‌వి.శ్రీనివాసగౌడ్, చిన్నుస్వామి, డాక్టర్ శివ, కొండూరు నారాయణ రెడ్డి, శివ, ఈశ్వర్‌రెడ్డి, గంగన్న, వాలెప్ప, పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాల్లో ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు

కురబలకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

ఇస్రో, ఐఎండిల అనుమతితో మిట్స్ శాటిలైట్ పరిశోదనా కేంద్రం ద్వారా రాయలసీమ జిల్లాల్లో ఆటోమేటిక్ వాతావరణ పరిశోదనా కేంద్రాలు 10 ఏర్పాటు చేయనున్నట్లు మిట్స్ కళాశాల ఛీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్ వెల్లడించారు. బుధవారం ఆయన మిట్స్‌లో మాట్లాడుతూ 2023 మార్చిలో మిట్స్ కళాశాలలో ఇస్రో, షార్ రాడర్ సంస్థల ఆధ్వర్యంలో శాటిలైట్ పరిశోదనా కేంద్రం ప్రారంభిచేందుకు వారు ముమ్మరంగా సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ శాటిలైట్ కేంద్రం ద్వారా రాకెట్లు, శాటిలైట్లు, రాడర్లు మిట్స్ భాగస్వామ్యంతో తయారు చేసి శ్రీహరికోటలోని షార్‌లో లాంచ్ చేసేందుకు మిట్స్ ఇప్పటికే అంతర్జాతీయ, దేశీయ పరిశోదన సంస్థలతో ఒప్పందం చేసు కొన్నట్లు ఆయన తెలిపారు. మిట్స్ ఆధ్వర్యంలో ఈ వాతావరణ పరిశోదన కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో సలహాలు, సూచనలు, తుఫాన్ ల పై ప్రజలకు అప్రమత్తంచేసేందుకు సాంకేతిక, ఆదునిక మార్పులను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఈ ప్రాంత జిల్లా ప్రజలకు సమాచారం వెనువెంటనే అందించవచ్చునని ఆయన తెలిపారు. ఇప్పటికే మిట్స్‌లో ఎఫ్ఎం రేడియో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా టెలికాస్ట్ చేసి ప్రజలకు సమాచారం చేరవేయవచ్చునని తెలిపారు.

వీరజవాన్‌ల త్యాగం వెలకట్టలేనిది

కురబలకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

వీరజవాన్‌ల త్యాగం వెలకట్టలేనిదని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ కొనియాడారు. బుధవారం మిట్స్‌కళాశాలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమికోసం దేశసరిహద్దులో ధన, మాన, ప్రాణాలను పణంగా పెట్టిన వీర జవాన్‌లను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. నేడు మనం సుఖసంతోషాలతో గడుపుతున్నామంటే వీరజవాన్‌ల త్యాగఫలితమే నని తెలిపారు. ఎన్‌సిసి విద్యార్థులు దేశంకోసం సేవచేసే అవకాశాన్ని అంది పుచ్చుకోవాలనికోరారు. వారి సహాయార్థం ఎన్‌సిసి విద్యార్థులు సేకరించిన రూ.9 వేల నగదును జిల్లా సైనిక అదికారికి అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, ఎన్‌సిసి అధికారి నవీన్‌కుమార్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా రక్త దాన శిబిరం

కడప ఏడురోడ్లు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

స్థానిక శ్రీహరి డిగ్రీ కళాశాల, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఖూన్‌కారిస్తా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన భిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సేవే గమ్యం అనే నినాదంతో ముందుకు సాగుతూ మెగా రక్తదాన శిబిరాలు చేపడుతున్న ఖూన్‌కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ ఈ కడప నగరం శ్రీహరి డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మరియు హెచ్‌డీఎఫ్‌సీ క్లస్టర్ మేనేజర్ శివ ప్రకాష్, రక్తదాన ప్రాముఖ్యతను దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఖూన్‌కా రిస్తా ఛైర్మన్ తారీఖ్ అలీ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. శ్రీహరి కళాశాలలో 64 మంది విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, బృహద బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి శ్యాం, సన్నీ, కార్తీక్, బెనర్జీ, ఖూన్‌కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

'ఇదేం కర్మ' కార్యక్రమానికి విశేష స్పందన

తంబళ్లపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు చేపట్టిన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. బుధవారం వరసతోను పంచాయతీలోని పలు గ్రామాల్లో ఇదేం కర్మ కార్యక్రమం ద్వారా కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై 14 రకాల సమస్యల ప్రశ్నావళి పత్రం ఇచ్చి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు బేరి శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, కోసువారిపల్లె సోమశేఖర్, కొటాల వలీసాబ్, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయండి : డిఎల్‌డీవో

తంబళ్లపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలం లోని కోసువారిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పనుల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ నాడు-నేడు జరిగే పాఠశాలల పనులపై అధికారులు నిఘా పెంచి పర్యవేక్షణ నాణ్యత లోపించకుండా వేగవంతం చేయాలని సూచించారు. మొదటి విడతలో జరిగిన నాడునేడు పనులతో పాఠశాలలు కళకళలాడుతున్నాయని ప్రశంసించారు. అదే విధంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. ఆయన వెంట ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఎంపీటీసీ కోటిరెడ్డి, సర్పంచ్ రఘు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆదినారాయణ, హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయహో బిసీ మహాసభకు బయలుదేరిన నాయకులు

తంబళ్లపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి జయహో బీసీల మహాసభకు బుధవారం తంబళ్లపల్లె నుంచి భారీగా నాయకులు తరలి వెళ్లారు. ఉదయం మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆధ్వర్యంలో మండలంలోని బీసీ కులాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో ఉత్సాహంగా తరలి వెళ్లారు. ఈ తరలింపు కార్యక్రమంలో ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజినీ సురేంద్ర, మాజీ పార్టీ అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్, పరసతోపు సర్పంచ్ శ్రీనివాసులు, రాష్ట్ర పద్మశాలి సంఘ డైరెక్టర్ సురేంద్రనాథ్, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ రామమూర్తి, పలు బీసీ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది ద్వారకనాథ్‌రెడ్డిలకు జై కొడుతూ బీసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

రోగి ఇంటికి కదిలి వచ్చిన వైద్య సేవలు

తంబళ్లపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ ప్రాంతాల్లో రోగి ఇంటికే వైద్య సేవలు కదలి రావడంతో ప్రజల్లో అపూర్వ ఆదరణ లభించింది. బుధవారం మండలం లోని గోపిదిన్నె పంచాయతీలో 104 వాహనంలో రోగి ఉన్న ఇంటికి డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది వాలిపోయారు. డాక్టర్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరంతో పాటు ఇంటింటికి వెళ్లి వైద్యంతో పాటు ఆరోగ్య సూత్రాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మారుమూల గ్రామాలకు ఈ వైద్య సేవలు రోగుల పాలిట ఓ వరమని స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులఉగా ఉండాలని సూచించారు. వైద్య శిబిరంలో ఎంపీహచ్‌వో వెంకటరమణ, ఏఎన్‌ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ కృష్ణా నాయక్, 104 డీఈఓ సోమశేఖర్, ఆశా ార్కర్లు సాలమ్మ, రమణమ్మ, ప్రభావతి, రోగులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద బిసి నాయకులు నిరసన

మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందంటూ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం టిడిపి బిసి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగానినాదాలు చేశారు. ఇదేమి ఖర్మ మన బిసిలకు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్‌ఎ.మస్తాన్, టిడిపి పార్లమెంట్ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్‌లు మాట్లాడుతూ విజయవాడలో వైకాపా పార్టీ జయహో బిసి సభ నిర్వహించే అర్హత లేదన్నారు. 56కార్పోరేషన్‌ల పేరుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు తీవ్ర మోసం చేశారన్నారు. అనంతరం ఆర్డీఓ మురళికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు దొరస్వామినాయుడు, సిద్దప్ప, శ్రీనివాసులు, త్యాగరాజు, సదాశివ, అరుణ్‌తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో ప్రెషర్స్‌డే సంబరాలు

మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సర విద్యార్థులకు ప్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డిలు మొదటిసంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరిం గ్ విద్య ఏ విధంగా అభ్యసించాలో అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం వాయిస్ ఆఫ్ ఆధిత్య న్యూస్ లెటర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు ఎన్.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్, హెచ్‌ఓడిలు డాక్టర్ ఏ.విజయబాస్కర్ నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సలీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కిట్లు పంపిణి

రామసముద్రం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని చెంబకూరు పంచాయతీ, దిన్నిమీద హరిజనవాడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలోని బుధవారం వైఎస్ఆర్ అభివృద్ధి కమిటి ఛైర్మెన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు కిట్టు పంపిణీ చేశారు. కిట్టులో కిలో రాగిపిండి, కిలో జొన్నపిండి, అటుకులు, బెల్లం, వేరుశెనగ చిక్కీలు, కర్జూరం వంటి పౌష్టికాహారం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులురాజేష్, ఎంపిటిసి క్రిష్ణప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు షంషీర్, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి వాసు, గేటు శంకర్, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మిదేవి, హెల్పర్ బాయమ్మ పాల్గొన్నారు.

భావన టౌన్‌షిప్ భూములను స్వాధీనం చేసుకోవాలి

కడప వైద్య విభాగం, డిసెంబరు 7, ప్రభాతవార్త:

కడప నగరం సి.కె.దిన్నె మండలం ఊటుకూరు గ్రామ పొలంలోని మూలవంక దగ్గర ప్రభుత్వ భూములలో నిర్మితమవుతున్న భావన టౌన్‌షిప్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జరిగిన అక్రమాలపై రిటైర్డ్ హైకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ నుంచి రిలే నిరాహారదీక్షలు నిర్వహించాలని తీర్మానించింది. బుధవారం స్థానిక హరి టవర్స్ లో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అద్యక్షతన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జకరయ్య, బీసీ మహాసభ అఖిల భారత నాయకులు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం నాయకులు జేవీ రమణ, సీపీఐ నాయకులు మల్లికార్జున, ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, జిల్లా ఆప్ అధ్యక్షులు డా.శ్రీనివాసులు మాట్లాడుతూ భావన టౌన్‌షిప్ ప్రభుత్వ భూముల్లో నిర్మితం కావడం విడ్డూరంగా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు మగ్బుల్ బాషా, ఇమ్రాన్, ఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శంకర్, టీడీపీ నాయకులు ఇమాం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, వికలాంగుల సంక్షేమసంఘం నాయకులు మార్తాయ పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అండగా నిలవాలి : డివైఈఓ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన భాద్యత ఉందని మదనపల్లె డివైఈఓ క్రిష్ణప్ప తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు నిర్దారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల్లోని లోపాలను గుర్తిం చి వారికి అవసరమైన ఉపకరణాలను అందజేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్దారణ ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంకు మదనపల్లె డివిజన్‌లోని 10మండలాల నుంచి 120మంది దివ్యాంగు పిల్లలు హాజరయ్యారు. వీరిలో 45మందికి వీల్‌చైర్లు, 15మందికి గోలెటర్లు, 10ట్రే సైకిళ్ళుఅవసరమని నిర్దారించడం జరిగిందన్నారు. వీరికి పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, హెచ్ఎం రెడ్డన్నశెట్టి, అప్తమాలజిస్టు డాక్టర్ భరత్ ఈఎన్‌టి డాక్టర్ సంపూర్ణ, ఫిజియోథెరపిస్టులు, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీతాలతోనే జీవితాలు సారూ..

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

జీతాలతోనే జీవితాలుగు గడుపుతున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ సుబ్బయ్య, సీవీ ప్రసాద్, అలీఖాన్, చంగల రెడ్డి ప్రభుత్వానికి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నెల గడిచి 8 రోజులు అవుతున్నా జీతాలు ఉపాధ్యాయులకు చెల్లించకుంటే ఎట్లా సారూ అని తెలిఎపారు. 010 పద్దు కింద కన్సాలిడేటెడ్ ఫండ్ కింద వేతనాలన్న అర్థం లేకుండా పోయిందన్నారు. రుణాలు చెల్లింపులు, ఫీజులు, గృహోపకరణాలకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.

11న మౌన ప్రదర్శన : ఈనెల 11వ తేదీన వేతనాల కోసమై కలెక్టరేట్ వద్ద ఉదయం 11 గంటలకు మౌన ప్రదర్శన చేయనున్నట్లు సీవీ ప్రసాద్ తెలిఎపారు. ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని విన్నవించారు.

నేషనల్ జూనియర్ సాఫ్ట్ టెన్నీస్‌కు ఎంపిక

కడప కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

నేటి నుంచి 13వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట టెనన్నీస్ పోటీల్లో ఏపీ నుంచి కడప జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆడబోతున్నారని కడప సాఫ్ట్ టెన్నీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి డి.రేవంత్‌లు పేర్కొన్నారు. గత నెల 11, 12, 13 తేదీల్లో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన మోక్ష, నూరుల్ హుదాలు జాతీయ స్థాయికి ఎన్నికయ్యారన్నారు. బాలికల విభాగంలో మోక్ష, బాలుర విభాగంలో నూరుల్ హుదా జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆకాంక్షించారు.

బీసీల సమస్యల కోసం పాటుపడతాం

కడప కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

బీసీల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని ఏపీ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ముచ్చయ్యగారి నాగమల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక బాలాజీనగర్ లోని బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో నాగమల్లేష్ మాట్లాడుతూ బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనక బడి ఉన్నారని బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వం బీసీలను ఆదుకోవాలని కోరా రు. బీసీలందరూ ఐక్యంగా ఉండాలన్నారు. బీసీల అభ్యున్నతికి పాటు పడతానని పేర్కొన్నారు.

ఒంటేరుకు కేంద్రీయ విద్యాలయ టీచర్స్ అసోసియేషన్ మద్దతు

ప్రొద్దుటూరుఅర్బన్ డిసెంబర్ 7, ప్రభాతవార్త

2023,మార్చిలో జరగబోవు పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి ఆల్ ఇండియా కేంద్రీయ విద్యాలయ టీచర్స్ అసోషియేషన్ మద్దతు ప్రకటించినట్లు ఆ సంఘం సహాయ ప్రధానకార్యదర్శి (హైదరాబాద్ రీజియన్) టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా వారు విడుదల చేసిన లేఖలో, 2023,మార్చిలో జరగబోవు కడప-కర్నూలు-అనంతపురం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని తీర్మానం చేయడమైనదని, కావున మా కేంద్రీయ విద్యాలయాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ మీ గెలుపుకు కృషిచేస్తారని,గతంలో కూడా మీరు మా కేంద్రీయ విద్యాలయాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి చేసారని పేర్కొన్నారు.

యాదవాపురం రాముల గుడికి సర్పంచ్ విరాళం

పెండ్లిమర్రి, డిసెంబరు 7, ప్రభాతవార్త:

మండలంలోని యాదవాపురం గ్రామంలోని రాముల గుడికి రూ.2లక్షలు విరా ళంగా సర్పంచ్ నాగమల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో యాదవాపురం గ్రామానికి రూ.2లక్షలు ఆలయానికి విరాళంగా హామీ ఇవ్వడంతో బుధవారం ఆ హామీని పెద్దమనుషుల సమక్షంలో నెరవేర్చుకున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ ఇద్దరికి గాయాలు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. బాధితుల కథనం మేరకు మొలకల దిన్నెకు చెందిన లక్ష్మన్న ద్విచక్రవాహనంలో వలసపల్లెకు వెలుతుండగా బండ కిందపల్లెకు చెందిన హరి ఇదే సమయంలో ద్విచక్రవాహనంలో అటుగా వచ్చాడు. ఈరెండు వాహనాలు వలసపల్లెక్రాస్ వద్ద ఢీ కొనడంతో ఇద్దరు కింద పడి గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన లక్ష్మన్నకకు చికిత్స అందిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేపడుతున్నారు.

మాజీ మంత్రి కొల్లురవీంద్రకు సన్మానం

ప్రొద్దుటూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో బీసీలను ఒకవైపు అణగదొక్కుతూ మరోవైపు కపట ప్రేమను వల్కబోతున్న వైసీపీ ప్రభుత్వ చర్యలను ఎండగట్టేందుకు కడపకు విచ్చేసిన టిడిపి రాష్ట్ర బీసీ అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కు

వైభవంగా కనమర్లపూటి వారి వివాహ వేడుకలు

నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు, ప్రముఖులు

బద్వేలు అర్బన్, డిసెంబరు 07 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్, తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కనమర్లపూటి ప్రసాద్ కుమారుడు రఘు, శ్రావ్యల వివాహ మహోత్సవానికి బద్వేలు పట్టణంలో ఉన్నటువంటి సుమారు 1300 ఆర్యవైశ్య కుటుంబాలకు కుటుంబ సమేతంగా వివాహ ఆహ్వానం పలకడంతో వీరితో పాటు కుల, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా కనమర్లపూటి ప్రసాద్ ఆహ్వానం పలకడంతో బుధవారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ పార్థసారధి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రంతు, టీడీపీ జిల్లా పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కర్నాటి శ్రీదేవితో పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి నాగరాజ, దర్శి సుబ్రమణ్యం, సముద్రాల సుబ్బారావు, నాగరాజుపల్లె మస్తాన్ బాబు, కొప్పర్తి రాధయ్య, కిషోర్‌తో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలో కనమర్లపూటి వారి వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా వివిధ రకాల ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వివాహ మహోత్సవంలో పలువురు పాల్గొని వేద మంత్రాల సాక్షిగా జరిగిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి వైస్ ఛైర్మెన్ సాయిక్రిష్ణ సీనియర్ న్యాయవాది ప్రసాద్, డా.. చందహాసన్ రెడ్డి యాదాళ్ళ క్రిష్ణ యర్రంరెడ్డి వాకమళ్ళ బాబు కొంకుల రాంబాబు సింగంపల్లె శివయ్య స్వామి మిత్తి కాయల రమణ కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు మహమ్మద్ హాసన్ పుల్లయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ అవధూత కాశినాయన ఆరాధన ఉత్సవాలలో వైద్య శిబిరం

కాశినాయన, డిసెంబరు 07 ప్రభాతవార్త :

జ్యోతి క్షేత్రంలో శ్రీ అవధూత కాశినాయన ఆరాధన ఉత్సవాలలో భాగంగా నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జ్యోతి క్షేత్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరంలో 355 మందికి పైగా వైద్యం అందించడం జరిగిందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలు, జలుబు, దగ్గు, జ్వరం, చిన్నపాటి దెబ్బలు, కడుపు నొప్పి మొదలైన జబ్బులకు చికిత్స చేసి మందులు అందించడం జరుగుతుందని, అంతే కాకుండా బీపి, షుగర్, గ్యాస్ ట్రబుల్ వ్యాధులకు ముందుగా మందులు అందించినట్లు పేర్కొన్నారు. నేడు కూడా వైద్య శిబిరం ఉంటుందని, కావున ఆరాధన ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు సమస్యలు ఉన్న యెడల క్యాంప్‌కు వచ్చి చికిత్స చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్‌నర్స్ శారద, ఆరోగ్య పర్యవేక్షకులు నాగమణి, వైద్య సిబ్బంది బీబి, స్రవంతి, హరిత, వెంకట రమణమ్మ, సిహెచ్‌వోలు కరుతమ్మ, లక్ష్మీ ప్రసన్న, వైష్ణవి, ప్రతిభ, గిరిజ, ల్యాబ్ టెక్నీషియన్స్ సుబ్బరాయుడు, ఆశా కార్యకర్త ఆదిలక్ష్మి, సునీత మరియు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు

రాజుపాళెం, డిశంబరు07,ప్రభాతవార్త.

ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కుటుంబ సభ్యులలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వాసుదేవపురం గ్రామంలో బుదవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు అన్ని శాఖల అధికారులతో కలిసి గడపగడపకు వెళ్ళి సమస్యలను తెలుసుకుంటూ, వారికి అందుతున్న సంక్షేమ పథకాలు మీకు మీ కుటంబంనకు ఎలా ఉపయోగపడుతున్నాయని ప్రజలతో మాట్లాడుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యస్.ఏ.నారాయణరెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, డి.సూర్యనా రాయణరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తాసిల్దార్ ఇంద్రాణీ, యంపిడిఓ సయ్యద్‌హనీ న్షా, ఇఒపిఆర్‌డి షాకీర్‌అలీఖాన్, టిటిడి బోర్డు మెంబర్ మారుతీప్రసాద్, కామ శెట్టిబాబు, ఇర్ఫాన్, శివశంకర్‌రెడ్డి, బలరామిరెడ్డి, గౌతంరెడ్డి పాల్గొన్నారు.

బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్న వైకాపా ప్రభుత్వం: మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ఒంటిమిట్ట, డిసెంబర్7, ప్రభాతవార్త:

బిసి లపై వైకాపా ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని రా ష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం ఆయన ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పేరుకే బిసి లపై ప్రేమ ఉంది కానీ వాస్తవ రూపంలో చూస్తే బిసిలను నిలువునా మెసం చేసిన ఘనత ఈ ప్రభుత్వనికి దక్కుతుందని తెలిపారు. కార్పోరేషన్లు ఏర్పటు చేసి పదవులు ఇచ్చారే తప్ప వాటికి నిదులు ఉండవు. పదవులకు ప్రాదాన్యత ఉండదు. కేవలం ఒకే సామాజిక వర్గాన్ని ఆందులో ముఖ్యంగా ముగ్గురు నలుగురు నేతలకే రాష్ట్రాన్ని దోచుకోమని వారికి రాష్ట్రాన్ని ఆప్పగించిన ముఖ్యమంత్రి నియంతృత్వ దోరణి ప్రజలు గమనిస్తూ ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు యస్‌విరమణ,మండలప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, మాజీ ఎంపిటిసి ఒబినేని సుబ్బమ్మ, నాయకులు ఆంజనేయులరెడ్డి, బాబయ్య,చౌడయ్య,మెదుగుల హరి తదితరులు పాల్గొన్నారు.

బుధవారం శ్రీశ్రీశ్రీ దత్త జయంతి పర్వదినోత్సం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు మంగళస్నానం, పంచామృతాభిషేకం, 11 గంటలకు సామూహిక అనగాదేవి సమేత దత్తాత్రేయ సామిప్రతం లక్ష్మి నరసమ్మ, ఆలయ అధ్యక్షుడు వి. యానాది రెడ్డి, ఆలయ ధర్మకర్త వి. శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. – బద్వేలు రూరల్, ప్రభాతవార్త :

టిడిపి నేత రమేష్‌రెడ్డి తండ్రికి నివాళులు

పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

టిడిపి గ్రామ కమిటీ నేత తండ్రి మృతి కు నివాళులర్పించిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి పర్వీన్ తాజ్. పెద్ద తిప్ప సముద్రం.. డిసెంబర్ 7 ప్రభాతవార్త. పిటీఎం మండలంలోని అంకిరెడ్డిపల్లి కు చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి. తండ్రిగారైన చౌరెడ్డి బుధవారం స్వర్గస్తులైన విషయాన్ని గమనించి స్వగ్రామమైన చౌరెడ్డి మృతి దేహాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పర్వీన్ తాజ్‌తో పాటు టిడిపి నాయకులు. కార్యకర్తలు కలిసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పట్టా చంద్రమోహన్ రెడ్డి. గంగిరెడ్డి. వెంకట్ రెడ్డి.రామచంద్ర.వెంకటప్ప. చంద్రారెడ్డి, పోతుపేట సర్పంచ్ చిన్నపరెడ్డి. టిడిపి నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పీలేరు, డిసెంబరు 7 ప్రభాతవార్తః

స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం పీలేరు పట్ట ణంలోని కడప రోడ్డు మార్గంలోని భాస్కర్ నేత్రాలయ హాస్పిటల్ వారు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి ఉచిత కంటి వైద్య శిబి రాన్ని నిర్వహించారు. భాస్కర నేత్రాలయ వైద్యులు డాక్టర్ సురేష్ ఆర్డో మెట్రిస్ట్ షౌకత్ అలీ , బాషా, సుమారు 100మంది కళాశాల అధ్యా పకులు విద్యార్థులకు కంటి చూపు సమస్యలుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి సలహాలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ ంది మాధురి, సోని, సిబ్బంది పాల్గొని వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి సంధ్య, అధూరి చంద్రబాబు, కళాశాల వైస్ ప్రన్సిపాల్ శివ రామిరెడ్డి, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఎం. వెంకటరమణయ్య, అధ్యా పకులు రమేష్, రజని, రామకష్ణ, రామచంద్రయ్య, శేఖర్, రమేష్, చంద్రబాబు, నారాయణస్వామి, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సభకు తరలివెళ్లిన వేంపల్లె నాయకులు

వేంపల్లె, డిసెంబరు 7, ప్రభాతవార్త :

వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జయహో బీసీ మహాసభకు వేంపల్లె నుండి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల వైకాపా యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన కులాలను వెన్నెముకగా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అన్నారు. బీసీ కులాలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత కల్పింఇన గొప్ప నేతగా సీఎంను ఆయన కొనియాడారు. ఎప్పటికీ, ఎన్నటికీ బీసీ కులాలందరూ వైకాపాకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టరు సల్మా, వైఎస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులు బి.భారతి, నరసింహగౌడ్, గంగరాజు, బ్రహ్మయ్య, శేషాద్రి, గణేష్, సురేంద్ర, షుకూర్, బికారి, సునీల్, మల్లయ్య పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పని సరి

పీలేరు, డిసెంబరు 7 ప్రభాతవార్తః

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేపట్టాలని తహశీల్దారు రవి అన్నారు. బుధవారం స్తానిక ఎంపీడీఓ కార్యలయంలో బూతులెవల్ ఆఫీసర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో చనిపోయినవారిని, పెళ్లి అయి వెళ్లిపోయిన వారిని, శాశ్వతంగా ఊరు వదిలి వెళ్లిపోయిన వారిని గుర్తిం చాలి, పెళ్లిచేసుకుని, కొత్తగా వచ్చిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేసు కోవాలన్నారు. ఓటరు జాబితాలో బినామి ఓటర్లను గుర్తించాలి, డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్లను గుర్తించి నివేదికను వారం రోజుల్లో తహశీల్దారు కార్యాలయానికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ కిరణ్, ఏఎస్ఓ రామమోహన్, పాల్గొన్నారు.

పంచాయతీ అభివద్ధికి సహకరించండి

పీలేరు, డిసెంబరు 7 ప్రభాతవార్తః

పీలేరు మేజరు గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదు కోవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా విన్నవించారు. బుధవారం హైదరాబాదులో ఎంపీని కలిసి పంచాయతీ సమస్యలను ఎంపీ దష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ వారపు సంత అభివద్ధి, పట్టణంలో కొత్తగా రోడ్లు, డ్రైనేజీ కి నిధులు ఇవ్వాలని అలాగే మినీ ట్రాక్టర్లు, మినీ జేసీబీ కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హబీబ్, మునీర్, బాబ్జీ పాల్గొన్నారు.

మహిళా కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

కడప మహిళా కారాగారంలో బుధవారం సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత తనిఖీ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల వైద్యులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించా లన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ యాక్ట్ గురించి తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదుల యొక్క విధి విధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కేంద్ర కారాగార జైలర్, డిప్యూటీ జైలర్, సిబ్బంది మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పత్రాల పంపిణీ

కమలాపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త:

జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ పథకంలో భాగంగా భూ హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమం గురువారం కమలాపురం మండలంలో ఉదయం 10.30 గంటలకు 11.30 గంటలకు పందిళ్లపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

అక్రమ గ్రావెల్ రవాణాపై చర్యలు

దువ్వూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

మండల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, కంకర రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దారు రమా కుమారి తెలిపారు. గ్రావెల్, కంకర రవాణా జరగకుండా స్థానిక గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సహాయకులతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. వీఆర్వోలు, వీఆర్ఏలు ప్రతి రోజూ రాత్రి పూట నిఘా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. దువ్వూరు మండలంలో కీస్తురాజపురం, రామసాయినగర్ల నుంచి ఎక్కువగా గ్రావెల్ రవాణా అవుతోందని ఈ రెండు రహదారులపై 24 గంటలు సిబ్బందితో నిఘా ఉంచామన్నారు. ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి

కాశినాయన, డిసెంబరు 07 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందికి డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి సూచించారు. మండల పరిధిలోని వడ్డమాను హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు చిరు వ్యాధులకు చికిత్సలు అందించి మందులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ ట్రబుల్, బీపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా గర్భిణీ మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్, క్యాల్షియం మాత్రలు అందజేయాలని, పక్షవాతం, హార్ట్ ఫేషెంట్లు తగు జాగ్రత్తలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు మందులు వాడకాన్ని వారికి తెలియజేయాలని, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను సిహెచ్‌వోలు, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు విజయవంతం చేయాలని, గ్రామంలోని వ్యాధిగ్రస్తులను ముందుగానే క్యాంప్‌లో పాల్గొనే విధంగా చూడాలని పేర్కొన్నారు. బుధవారం 52 మందికి వైద్య సేవలందించినట్లు 104 డాక్టర్ రంగ లక్ష్మి తెలిపారు. నలుగురు గర్భిణీ మహిళలకు, ఇద్దరు బాలింతలకు వైద్యం అందించడంతో పాటు పలువురికి వైద్య చికిత్సలు అందించి 104 వాహనం ద్వారా మాత్రలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ రాఘవరెడ్డి, ఏఎన్ఎం వరమ్మ, సిహెచ్‌వోలు నరసింహులు, ఆయిషా, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ, 104 డ్రైవర్ రవి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, వడ్డమాను, వంకమర్రి, సిద్దుగారిపల్లి, చిన్నాయగారిపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా కాసిరెడ్డి నాయన ఆరాధన

కాశిరెడ్డినాయన ఆరాధన సందర్భంగా అన్నదాన కార్యక్రమం దృశ్యం

రాజుపాళెం,డిశంబరు07,ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో బువారం కాశిరెడ్డినాయన ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహించారు.స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాయరు భాస్కరరెడ్డి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమి పూజ

రాయచోటి, డిసెంబర్ 07 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం మాసాపేటలో శివాలయం నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమంలో మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని పూజ చేసి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, సుగవాసి విద్యాధర్, కోలా అయ్యవారయ్య, ఎస్‌పి రాయుడు, కుప్పాల కిషోర్, మన్నేరు రాజా, కొట్టే సుధాకర్, సుగవాసి మురళీ, నార్జాల సుబ్రమణ్యం, కెసి ప్రసాద్, మేకల పరమేష్, కదిరి రామమూర్తి, బలరాం కిరణ్, సంపత్ శీనా, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో 82వేల మంది బీసీలకు పదవులు

కడప కార్పొరేషన్, డిసెంబరు 7, ప్రభాతవార్త:

వైసీపీ తలపెట్టిన జయహో బీసీ విజయవంతమైందని బీసీ నాయకులు సమ్మెట బసవరాజ్ తెలిపారు. బుధవారం విజయవాడలోని ఇందిరా స్టేడియంలో జయహో బీసీ సభకు పెద్ద ఎత్తున బీసీలు పాల్గొన్నారు. 82 వేల మంది బీసీలకు పదవులు జగన్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బీసీలకు ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్సీలు, వార్డు మెంబర్, కార్పొరేషన్ వరకు పదవులు దక్కాయన్నారు. పాల్గొన్న వారిలో జంగం కార్పొరేషన్ డైరెక్టర్ పోనుగంటి కృష్ణ, సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి మనోజ్‌కుమార్, కార్పొరేటర్ మల్లికార్జున, బీసీలు ఉన్నారు.

3వ రోజుకు చేరుకున్న వ్యవసాయాధికారుల శిక్షణ కార్యక్రమం

జమ్మలమడుగు, డిసెంబరు 7, ప్రభాతవార్త:

జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ రాజేంద్రనగర్‌లో 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంఆ మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మూడో రోజు శిక్షణ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తేనీర్ శ్రీదేవి, బేబీ రాణి ఆధ్వర్యంలో తూప్రాన్‌పేటలో ఉన్న భాస్కర్ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌ను ప్రత్యక్షంగా సందర్శించి పలు విషయాలను తెలిపినట్లు ఆగ్రో కెమికల్స్ ప్లాంట్ మేనేజర్ సదాశివరావు, జగదీష్, ఆదినారా యణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో ఉన్న ఐదు రాష్ట్రాల వ్యవసాయాధికారుల బృందానికి మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో 216 రకాల పురుగు మందుల ఉత్పత్తులను తయారు చేస్తారని తెలిపారు. అలాగే ఇందులో కీటకనాశిని మందులు, తెగుళ్ల మందులు మరియు కలుపు మందులను లిక్విడ్ రూపంలో గ్రాన్యులర్స్ రూపంలో పౌండర్ రూపంలో ఉత్పత్తి చేస్తామని వివరించారు.కార్యక్రమంలో 5 రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు

బద్వేలు రూరల్, డిసెంబరు 07 ప్రభాతవార్త :

ఆర్బీకే భవనాన్ని పరిశీలిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు.

మండల పరిధిలోని చింతలచెరువు బీసి కాలనీలో నిర్మితమవుతున్న నూతన రైతు భరోసా కేంద్రాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు యం. నాగరాజు ఆకస్మికంగా సందర్శించి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ జయసుబ్బా రెడ్డికి తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. సంక్రాంతి లోపల రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికే) పూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సహాయకులు అనకర్ల ప్రసన్న కుమార్, ఆర్బీకే మిత్ర వెంకటరమణతో పాటు పలువురు పాల్గొన్నారు.

మిట్స్‌లో 9న అడ్వాన్సుడు ఇన్‌స్పేస్ రాడర్ టెక్నాలజీస్ వర్క్‌షాపు

కురబలకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

విలేకర్లతో మాట్లాడుతున్న సైంటిస్టు డాక్టర్ ఈశ్వర్

మదనపల్లెకు సమీపాన అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 9న అడ్వాన్స్ ఇన్ స్పేస్ అండ్ రాడర్ టెక్నాలజీస్‌పై వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు కళాశాల ఛీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్ తెలిపారు. బుధవారం ఆయన కళాశాలలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు బెంగుళూరుకు చెందిన విస్రో రాడర్ డెవలెప్‌మెంటు కేంద్రం ప్రెపసర్ విశ్వనాథన్, సీనియర్ సైంటిస్టు వివేకానందం, తిరుపతి రాడర్ కేంద్రానికి చెందిన విజయభాస్కర్‌రావు, వెంకటరత్నం, షార్‌కు చెందిన వరప్రసాద్, వెంకటరమణ, దుర్గారావు, రవికిరణ్, ఆస్ట్రేలియాకు చెందిన అయాన్‌రీడ్‌లు ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులు అధ్యాపకులతో సాంకేతిక అంశాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాపులోభాగంగా మిట్స్ చరిత్రలో మొదటిసారిగా స్టూడెంట్ శాటిలైట్ డిజైన్ చేసేందుకు లాంచి చేయడానికి అవసరమగు సాంకేతిక అంశాలపై ఈ వర్క్‌షాపులో చర్చించడం జరుగుతుందన్నారు.

వైఎస్ జార్జిరెడ్డికి నివాళులు

పులివెందుల, డిసెంబరు 7, ప్రభాతవార్త :

ప్రార్థనలు చేస్తున్న వైఎస్ విజయమ్మ, తదితరులు.

వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం పులివెందులలోని ఆయన సమాధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ, జార్జిరెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సమాధికి పూలమాలలు వేశారు. ప్రార్థనా కూటముల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత కలిగిన ఇటుకలను వాడాలి

పులివెందుల రూరల్, డిసెంబరు 7, ప్రభాతవార్త :

ఇటుకల నాణ్యతను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నాణ్యమైన ఇటుకలను వాడుతూ సదరు నిర్మాణాలకు క్యూరింగ్ చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణాలను వేగవంతం చేసి అనుకున్న సమయానికి పూర్తి చేయాలని తెలిపార